కలిపి పిసికి ఎక్కించకు అంటూ ఓరికార్డు ఇచ్చినది. ఈచెడువాసన గోదావరి, కృష్ణాజిల్లా గాయకులకు తగిలింది.

ఇందుబాల, రోషనార, మొదలగు హిందూస్థానీ గాయకురాండ్రి రికార్డులకు ఇమిటేషనుగా (అసలు సక్కుభాయి) సక్కుభాయి నాటకము పాటలు బయలుదేరినయి. వీటికిమిటేషను టాకీ సక్కు. తెలుగువాళ్లు (మనం) ఇచ్చిన ఏతెలుగు రికార్డువిన్నా ఏ మరాటీపాటకో ఇమిటేషను. డ్యాన్సు రికార్డులంటూ మిస్ హరిమతి మొదలగు హిందూస్థానీవాళ్ల రికార్డులు బయలుదేరేవి. వీటికి ఇమిటేషనుగా తెలుగులో డ్యాన్సు రికార్డులు. రికార్డుఅంతకీ ఓవంతుపాట, మూడువంతులు వాయిద్యం. గ్రామఫోను చవటలంతా టాకీనటులు. (సినీస్టార్సు) అవుతున్నారు. వీళ్లనుపొగడే అజ్ఞానులు కొందరు.

కల్లుతాగెడివాడు దానివల్లకలుగు ముప్పును తెలుసుకొనక తాగి ఆనందిస్తూ ఉంటాడు. పై నాటకములు, రికార్డులు విని, చూచి, ఆనందించినవారికి కల్లుతాగిఆనందించినవాడికికాస్తయినా తేడాఉండదు. ఇట్లాఅంటే కొందరు తెలివితక్కువచేత నీకేమితెలుసు ? అన్యాయముగాతిట్టున్నావుగాని అంటారు. వారి తెలివితేటలువారు గ్రహించుకోలేరు. ఆంధ్రులందరూ అట్టి నాటకములను, గ్రామఫోను రికార్డులను ఆదరించక ఆడబ్బును మరోవిధముగా ఖర్చుపెట్టండి. రాయలుసీమకు ఇవ్వండి. హిందీటాకీలు, ఇంగ్లీషుటాకీలు, హిందూస్థానీ, మరాఠీ రికార్డులు కొనండి. కొంతకాలం బాయ్‌కట్ చేయకపోతే బాగుపడటంకష్టం. చెప్పితే వినేరకంకాదు. కాబట్టిమరో విధంగాబాగుచేయుటకు వీలులేనుకాబట్టి బాయ్‌కట్ చేయమన్నది. అంతేగాని ఆంధ్రులను ఆంధ్రుడనగు నేను నిరుత్సాహపరచి దూషించితినని తలచవద్దు. నాలోనూ ఆంధ్రరక్తం ఉండుటచేతను, ఈవిషయములలో కాస్తోకూస్తో అనుభవం ఉండుటచేతను. ఆంధ్రకళలను పెంపొందజేయు తలంపుతో నిష్పక్షపాతంగా వ్రాస్తున్నా. తిట్టుతున్నానని తలంచవద్దు. మరోసారి మరికొన్నిసంగతులు.

# సూరయ్య సూటు.

కుడుపూడి ఆదినారాయణగారు.

సూరయ్యకు సూటు వేయాలని వున్నది. ఎన్నోరోజులనుంచి, కొత్తగా వెంకటరమణ మెడ్రాసునుంచి సూటువేసుకొని రావడము సుబ్బయ్యకు మంచి ధైర్యము ఇచ్చింది. అతనే వేసినప్పుడు మనమెందుకు వేయకూడదను కున్నాడు. వెంటనే మంచిరోజు చూసుకొని బజారుకుబయలుదేరేడు. గజము 0-4-0 అణాల రకం, గుడ్డ తీసుకున్నాడు. షావుకారు సలహామీద సూటు కుట్టటానికి రంగూన్ టైలర్ ఆంజనేయులుగారిని పిలిపించేరు. సూటుకుట్టటానికి సూరయ్యగారి ఆదితీసుకొని, లయినింగుకని, గుండీలకని, అంతా 2 రూపాయలు తీసుకొని టైలరుగారు సూటు కుట్టటము ప్రారంభించేరు. సూరయ్యగారు టైలరుకు ఇవ్వవలసిన డబ్బుఅంతా ఇచ్చేసేరు.

ఆదినం యూనియను ఆఫీసంతా పెద్దహడావిడిగా జెండాలు, తోరణాలు, కట్టేరు, ఒకవోటు మెజారిటీమీద ఎల్లయ్యగారు చైరుమెన్ ఎలక్షనులో గెలిచేరని. ఆసందర్భములో, కంట్రాక్టరులు, మిత్రులు, ఇకముందు కంట్రాక్టరు కాదలుచుకున్న వారు, ఒకటీపార్టీ గంగారావుగారి గానసభ అరేంజచేసేరు. అంతలో సూరయ్య సూటువేసుకొని వచ్చేటప్పటికి జనంఅంతా గొ

94

ల్లుమన్నారు. సూరయ్య, ఆవరుపుగళ్ళలాటి గుడ్డ మూటువేసుకొని, వచ్చేటప్పటికి, సూరయ్యగారిని మర్యాదచేసి, ఒకకుర్చీఇచ్చేరు. కుర్చీపైని కూర్చుందామని కూర్చునేటప్పటికి హేటుక్రిందపడిపోయింది. తీసుకుందామని వంగేటప్పటికి సూటు కాస్తనడుంమీద పరుక్రిమని చినిగిపోయింది. పక్కనున్న బొత్తాములు తెగి రాలిపోయినవి. కోటుపీపుమీద కొరుక్రిపట్టింది. నెక్టయి మెడకు వొరుసుకు పోయింది. మనిషి సొమ్మసిల్లి పడిపోయేరు. నలుగురు పట్టుకొని (నెక్టై) వదులుచేసి సూరయ్యను ఇంటికి చేర్చేరు.

సూరయ్య ఏమీతోచక కూర్చుని వుంటే మల్లమాదేవిగారు ప్రవేశించి, ఇందాక మీటింగులో చినిగినగుడ్డలతోటి అవమానించినావు కాబట్టి, మాస్త్రీసంఘము తరఫున మానవష్టము దావా చేస్తానన్నది. గబుక్కున ఒకపచ్చనోటు తెచ్చి, చేతిలోపెట్టి నమస్కారముచేసెరు. గుమ్మైపోయింది మల్లమ్మాదేవి.

---

# స్వప్న సౌఖ్యము.

వి. వి. యస్. సత్యనారాయణరావుగారు.

ఎల్లుండి వినాయకచవితి అనగా కృష్ణారావుగారు స్వయంగా వెళ్లి తీసుకువచ్చాడు కూతుర్నీ అల్లుడునీ—ప్రభాకరుడికి పట్నవాసం దుమ్ముకంటె పల్లెటూరి పిల్లవాయువులే సౌఖ్యప్రదాలనిపించాయి.

మొత్తంమీద పల్లెటూరైనప్పటికీ మంచి దర్జాగా జరిగాయి పూజా పురస్కారాలు. నవరాత్రిలు నిన్నటితో గడచిపోయాయి. నేటిరాత్రి ఉత్సవం. ఏర్పాటుచేసిన విడిదెలో సాయంత్రం అయిదు గంటలయ్యేవరికి వచ్చిదిగింది సాని మేళం. పళ్లకాలంలో మట్టిచెట్టుమీద మూగిన కాకుల్లాగ ఆపల్లెటూరి జనం యీావత్తూ గుంపు గుంపులుగా చేరుతున్నారు. సానులుదిగిన విడిదె చావడిమీదకి.

ఏలాగైతేనేమి ప్రొద్దు గునికింది. దీపాలు పెట్టారు. వాహనాలు లేవదీశారు. మేళతాళాల తోటి మహావైభవంగా బయలుదేరాడు గణపతి.

కృష్ణారావుగారి యింటిముందు సానిమేళం జరుగుతోంది ఇద్దరుసానులు "సవతులకయ్యం" అభినయిస్తున్నారు. అరుగుపై తివాసీమీద కూర్చొని ప్రభాకరుడుకూడా మేళంచూస్తున్నాడు. సానులందరిలోనూ సౌదామిని అనే చక్కనిచుక్క ప్రభాకరుడి లేతహృదయాన్ని ఆకర్షించింది. తన అభిప్రాయాన్ని ఆశాపూర్వకాలైన దృక్కులతో వ్యక్తపరిచాడు ప్రభాకరుడు. ఒక్క క్రేగంటిచూపుతో ఆమె తన ఆమోదాన్ని తెలియజేసింది. మరునిముషంలో మేళతాళాలతోపాటు ఉత్సవం ముందుకు సాగిపోయింది—.

* * * *

శరత్కాలపు వెన్నెల. డాబాపై హంసతూలికా తల్పంమీద బాలీసుకు జారబడి కూర్చున్నాడు ప్రభాకరుడు. సౌదామిని ఒయ్యారాలొ